మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 140   మంగళవారం 11 - 11 - 2025   పేజీలు: 8   వెల: 4

## గోడౌన్లు సిద్ధం చేయాలని మంత్రి నాదెండ్ల ఆదేశం



2లో..



### ఏపీ-రాజస్థాన్ రోడ్డు ప్రమాదాలపై

## సుప్రీం సుమోటో

- జాతీయ రహదారి ప్రాధికార సంస్థకు నివేదిక ఆదేశం
- రోడ్డు భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన ధర్మాసనం
- రెండు వారాల్లో స్థితిగతుల నివేదిక ఇవ్వాలని ఆదేశం

మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జరిగిన ఘోర రహదారి ప్రమాదాలను సుప్రీం కోర్టు స్వయంగా కేసుగా స్వీకరించింది. రాజస్థాన్‌లో జరిగిన ప్రమాదంలో 15 మంది, ఆంధ్రప్రదేశ్‌లో బస్సు దగ్ధమై 19 మంది సజీవ దహనమవ్వడం దేశవ్యాప్తంగా 2 లో..




### పవన్ కళ్యాణ్ పనితీరుపై

## సీఎం ప్రశంసలు

- అటవీశాఖలో పవన్ చొరవకు అభినందనలు
- 70 అజెండా అంశాలపై కూలంకష చర్చ
- మొంథా తుపానులో యంత్రాంగ సేవలకు సీఎం ప్రశంస

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పనితీరుకు ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇటీవలి రోజుల్లో ప్రజలకు చేరువై, అటవీ అక్రమాలపై నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టిన ఆయన విధానం మంత్రివర్గాన్ని ఆకట్టుకుంది. పవన్ కల్యాణ్ చూపిస్తున్న చొరవ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తోందని సీఎం అభినందించారు. సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఈ సమావేశంలో 70 అజెండా అంశాలపై కూలంకషంగా చర్చ జరిగింది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు భూముల కేటాయింపులో రాయితీలు ఇవ్వాలని నిర్ణయించగా, రెవెన్యూ శాఖలో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు కూడా ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ భూ కేటాయింపులపై తీసుకున్న నిర్ణయాలను మంత్రివర్గం




సమర్థించింది. ఇటీవల మామండూరు అటవీప్రాంతం, మంగళలోని ఎర్రచందనం డిపోలను పవన్ కల్యాణ్ సందర్శించిన విషయాన్ని కేబినెట్ సమావేశంలో ఆయన వివరించారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి 2 లో..

## భారత్ చుట్టూ ఉగ్రవాద వలయం



- నేపాల్, బంగ్లాదేశ్‌లలో పాక్ పన్నాగం
- నిఘా వర్గాలు హైఅలర్ట్ - భద్రత పెంచిన భారత్

మన గళం, న్యూఢిల్లీ : భారత్ చుట్టూ ఉగ్రవాద వలయాన్ని ముడివేయడానికి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థలు కొత్త కుట్రలు పన్నుతున్నట్లు భారత నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్ ప్రాంతాల్లో ఉగ్ర శిక్షణ శిబిరాలు, నివాస స్థావరాలు ఏర్పాటు చేసే ప్రక్రియకు పాకిస్థాన్ సహకరిస్తోందని సమాచారం. సరిహద్దు ప్రాంతాల నుండి 2 లో..




## మీడియా రిలేషన్స్ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

- 2026-2027 రెండేళ్ళ కాలానికి అక్రిడిటేషన్లు జారీ
- మీడియా సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానం

మన గళం, అమరావతి, ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-2027 రెండేళ్ళ కాలపరిమతితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమవారం సమాచార పౌర సంబంధా లు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈమేరకు ఏపీ సచివాలయం ప్రచార విభాగం లో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ 2 లో..

### నారాయణపేట జిల్లాలో చిరుతపులుల సంచారం



మనగళం, నారాయణపేట : తెంగాణ రాష్ట్రం, నారాయణ పేటలో చిరుతల సంచారం కలకలం రేపుతోంది. మద్దూర్ మండలం పేదిరిపాడ్ తండ పక్కనే ఉన్న గుట్టలో చిరుతపులులు సంచారం చేస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల నుంచి చిరుత పులులు సంచరిస్తున్నాయని తండావాసులు వెల్లడి భయాందోళన చెందుతున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామని తాండవాసులు, చుట్టుపక్కల గ్రామస్తులు తెలుపుతున్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించినా స్పందించడం లేదంటూ తాండవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

## పోలింగ్‌కు రంగం సిద్ధం

- డ్రోన్లతో భద్రతా పర్యవేక్షణ - ఆర్వీ కర్ణన్




మన గళం, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభం కానుండడంతో, ఎన్నికల సంఘం యంత్రాంగం బూత్‌ల వద్ద ఏర్పాట్లను పూర్తి చేసింది. యూసుఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈవీఎంల కేటాయింపు కార్యక్రమం జరగ్గా, సాయంత్రం లోపు ఎన్నికల సిబ్బంది తమ తమ 2 లో..


## అందెశ్రీ మృతి తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు : సీఎం చంద్రబాబు



మన గళం, అమరావతి : ప్రముఖ కవి, రచయిత మరియు తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ అకస్మిక మరణ 2 లో..

### కేఏ పాల్‌పై సుప్రీంకోర్టు

## తీవ్ర వ్యాఖ్యలు



మన గళం, అమరావతి : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం 2 లో..



### ఐటీ అధికారిని అంటూ

## కొత్త మోసం

మన గళం, చిలకలూరిపేట : వ్యాపారులకు ఫోన్ చేసి, తనను తాను ఆదాయపన్ను శాఖ (ఐటీ) అధికారిగా పరిచయం చేసుకుని డబ్బులు ఎగరేయ డానికి 2 లో..

### జగన్ నన్ను 'అధ్యక్షా'

## అనలేకే సభకు రావట్లేదు



మన గళం, అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, శాసనసభలో స్పీకర్ పదవిలో ఉన్న తనను 2 లో..

# ఏపీ-రాజస్థాన్ రోడ్డు ప్రమాదాలపై సుప్రీం సుమోటో

తీవ్ర ఆందోళనకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రహదారుల భద్రత, ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతపై సుప్రీం కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయమూర్తులు జేకే మహేశ్వరి, విజయ్ విష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. రాజస్థాన్‌లోని జాతీయ రహదారులపై ఉన్న ధాబాలు, అనుమతి లేని నిర్మాణాలు, లారీ నిలిపే కేంద్రాలు, ఇతర వ్యాపార కేంద్రాల వివరాలను రెండు వారాల్లో స్థితిగతుల నివేదిక రూపంలో సమర్పించాలని జాతీయ రహదారి ప్రాధికార సంస్థకు ఆదేశించింది. రహదారి పరిస్థితులు, నిర్వహణలో లోపాలు, భద్రత చర్యల అమలు స్థాయిపై కూడా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సీనియర్ న్యాయవాది ఏఎస్ నాదకర్ణిని సలహాదారుగా నియమించిన ధర్మాసనం, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా కేసులో భాగస్వామిగా చేర్చాలని ఆదేశించింది. రాజస్థాన్ తరపున హాజరైన అధికారి శివ్ మంగళ్ శర్మ, తమ తరపున కోర్టుకు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దుర్ఘటనను కూడా పరిగణనలోకి తీసుకుని, ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కూడా కేసులో భాగస్వామిగా చేర్చాలని ఆదేశించారు.

దేశంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కోర్టు, ప్రమాదాలు కేవలం వాహనదారుల తప్పిదం వల్ల మాత్రమే కాక, అధికారుల నిర్లక్ష్యం, నాణ్యత లేని రహదారి నిర్మాణం కారణంగానూ జరుగుతున్నాయి అని వ్యాఖ్యానించింది. రాత్రివేళ వెలుతురు లేమి, రహదారి పక్కన రక్షణ గోడలు లేకపోవడం, గుంతలు, పక్కన అనుమతి లేని దుకాణాలు.. అన్నీ ప్రమాద తీవ్రతను పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. జాతీయ రహదారుల పక్కన అనుమతి లేకుండా ఉన్న ధాబాలు, టీ దుకాణాలు, వర్క్‌షాపులు ఎన్ని ఉన్నాయో దేశవ్యాప్తంగా లెక్కలు తీసుకోవాలని ఆదేశించింది. రహదారి నిర్మాణం, నిర్వహణలో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా సమగ్ర పరిశీలన చేయాలని జాతీయ ప్రాధికార సంస్థకు సూచించింది. ప్రమాణాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. రహదారి నిర్మాణం, నిర్వహణ అనేవి కేవలం పనులు కాదు.. కోట్లాది ప్రజల ప్రాణ భద్రతకు నేరుగా సంబంధించిన బాధ్యత అని ధర్మాసనం పేర్కొంది.

# పవన్ కల్యాణ్ పనితీరుపై సీఎం ప్రశంసలు

సంబంధిత అక్రమాలపై ఆధారాలతో వీడియోలు సేకరించినట్లు తెలిపారు. అటవీ సంరక్షణపై పవన్ తీసుకుంటున్న ముందడుగు అభినందనీయం అని పేర్కొన్న సీఎం, పట్టుబడిన ఎర్రచందనం దుంగలను ప్రజాపయోగ పరికరాల తయారీలో వినియోగించే అవకాశాలను పరిశీలించాలన్న సూచన చేశారు. మొంథా తుపాను సమయంలో ప్రభుత్వం, యంత్రాంగం చురుకుగా పనిచేసిందని సీఎం పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు ప్రత్యక్షంగా ప్రాంతాల్లోకి వెళ్లి ప్రజలకు అండగా నిలవడం వల్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని తెలిపారు. ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ ఫలితాలిచ్చిందని అన్నారు. పేదలందరికీ ఇళ్లు అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హుల జాబితాలు సిద్ధం చేసి, ఆలస్యం లేకుండా ప్రయోజనాలు అందించాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

# మీడియా రిలేషన్స్ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

సంచాలకులు కేఎస్.విశ్వనాథన్ తోకలిసి ప్రారంభించారు. గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో రానున్న 2026-2027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది. రాష్ట్ర, జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చును. ఈపోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవచ్చును. ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

# ఐటీ అధికారిని అంటూ కొత్త మోసం

ప్రయత్నిస్తున్న కేటుగాడిని చిలకలూరిపేట పోలీసులు పట్టుకున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నకిలీ తనిఖీ బెదిరింపుల ముసుగులో వ్యాపారులపై ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేసే ప్రయత్నంలో ఈ మోసం బయటపడింది. చిలకలూరిపేటకు చెందిన శ్రీ చరణ్ అనే పొగాకు వ్యాపారికి ఓ వ్యక్తి ఫోన్ చేసి తనను ఐటీ అధికారిగా పేర్కొంటూ విచారణ పేరుతో ప్రశ్నలు అడిగాడు. వ్యాపార లెక్కల్లో ఏదైనా తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. మరుసటి రోజు కంపెనీపై తనిఖీలు నిర్వహిస్తామని చెప్పి వ్యాపారిని భయపెట్టాడు. కొద్ది సేపటికే మళ్లీ ఫోన్ చేసి, తనిఖీలు ఆపాలంటే డబ్బులు ఇవ్వాలని సూచిస్తూ బేరసారాలు ప్రారంభించాడు. ఇదే తరహా కాల్స్ చిలకలూరిపేటలోని మరికొందరు వ్యాపారులకు రావడంతో వారు పరస్పరం మాట్లాడుకొని అనుమానం వ్యక్తం చేశారు. దీంతో శ్రీ చరణ్ పోలీసులను సంప్రదించగా, పట్టణ పోలీసులు వెంటనే చర్యల్లోకి దిగి అతని ఫోన్‌ను ట్రాక్ చేశారు. ట్రాకింగ్ ఆధారంగా గుంటూరు ఆర్టీసీ కాలనీకి చెందిన చదలవాడ తిరుమల రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో తిరుమల రెడ్డి 2017 నుండి ఇదే రకమైన మోసాలకు పాల్పడుతున్నట్లు, రాష్ట్రంలోని ఎనిమిది పోలీసు స్టేషన్లలో అతనిపై కేసులు నమోదు అయ్యాయని తెలిసింది. వ్యాపారుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా సేకరించి, అధికారుల ముసుగులో బెదిరింపులు చేసి డబ్బులు దోచుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి మోసాలకు అతను అలవాటు పడినట్లు పట్టణ సీఐ రమేష్ వెల్లడించారు. గతంలో కూడా ఇలాంటి కేసుల్లో అరెస్టై జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. పోలీసులు వ్యాపారులకు హెచ్చరిక జారీ చేస్తూ, ఎవరికైనా "ఐటీ అధికారిని" అంటూ తనిఖీ బెదిరింపులతో డబ్బులు అడిగిన కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# జగన్ నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు

"అధ్యక్షా" అని సంబోధించాల్సి రావడం ఇష్టం లేకపోవడం వల్లే సభకు హాజరు కావట్లేదని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బయట మీడియా ముందు మాట్లాడటం పెద్ద విషయం కాదని, దమ్ముంటే అసెంబ్లీలోకి వచ్చి ప్రజా సమస్యలపై వాదించాలని ఆయన సవాల్ విసిరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పెదపర్తి మండలంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన యాగంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన అయ్యన్నపాత్రుడు, "సాధారణ ఎమ్మెల్యేకు ఎంత సమయం ఇస్తామో, జగన్‌కు కూడా అంతే సమయం ఇస్తాం. సభకు రండి, మాట్లాడండి. కానీ మాట్లాడే అవకాశమిస్తామని తెలిసినా రావడానికి భయపడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. జీతాలు తీసుకుంటూ కూడా వైసీపీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సభకు హాజరవకపోవడం దారుణమని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనపై అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. పురాణాల్లో రాక్షసుల పాలన నుంచి రాజ్యాన్ని రక్షించేందుకు యాగాలు చేసేవారని, అలాంటి రాక్షస పాలననే వైసీపీ ప్రభుత్వం నడిపిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు అధికారమే తెలిసిందని, కానీ పరిపాలన మాత్రం చేతకాని విషయమని శాసనసభాపతి ఆరోపించారు. అజ్ఞాన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఖజానాను దోచుకున్నారంటూ మండిపడ్డారు. ఆ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని బయటపడించేందుకే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, వైసీపీ నేతలు వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

# గోడౌన్లు సిద్ధం చేయాలని మంత్రి నాదెండ్ల ఆదేశం

మన గళం, అమరావతి : 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. సచివాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఈ సమీక్షా సమావేశం జరిగింది. రైతులకు అండగా నిలిచే విధంగా గత సీజన్‌లో ప్రభుత్వం చారిత్రాత్మకంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అదే విధంగా ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) 14 లక్షల మెట్రిక్ టన్నులు - కలిపి మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. మిల్లింగ్, నిల్వ కార్యక్రమాల్లో పారదర్శకతకు ప్రాధాన్యతివ్వాలని మంత్రి ఆదేశించారు. డ్రైయర్లు ఉన్న రైస్ మిల్లులకు ముందుగానే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవకతవకలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద ఏఐ ఆధారిత నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంకు గ్యారంటీలు సమర్పించడంపై జిల్లా స్థాయిలో కఠినంగా అమలు చేయాలని తెలిపారు. దీనికై 35 బ్యాంకులు సేవలు అందిస్తున్నాయని వెల్లడించారు.

# భారత్ చుట్టూ ఉగ్రవాద వలయం



కొద్దికిలోమీటర్ల దూరంలో ఈ ఉగ్ర స్థావరాలు పనిచేయనున్నట్లు నిఘా రిపోర్టులు వెల్లడించాయి. ఇటీవల భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తరువాత ఉగ్ర సంస్థల చలనం మరింత వేగవంతమైందని ఇంటెలిజెన్స్ వర్గాలు సూచించాయి. సరిహద్దు రాష్ట్రాల్లో అరెస్టయిన ఉగ్ర ముఠా సభ్యుల విచారణలో నేపాల్-బంగ్లాదేశ్‌లలో సీక్రెట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటవుతున్న వివరాలు బయటపడ్డాయి. ప్రాథమికంగా ఈ కేంద్రాలు రాడార్‌కు దొరకని గ్రామీణ-అడవుల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఉగ్రదళాలు పన్నుతున్నట్లు రహస్య సమాచారం తెలిపింది భారత నిఘా వర్గాలు సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయగా, అనుమానాస్పద ప్రవేశాలు, విదేశీ నిధులతో స్థాపితమవుతున్న ప్రాజెక్టులపై స్పెషల్ మానిటరింగ్ మొదలుపెట్టాయి. లష్కరే-తోయిబా, జైష్-ఎ-మహమ్మద్ సంస్థలు నేపాల్‌లో తమ నెట్‌వర్క్ విస్తరిస్తుండగా, అల్-ఖైదా, ఐసిస్ గత అయిదు నెలలుగా బంగ్లాదేశ్‌లో రిక్రూట్‌మెంట్, ప్రచారం వేగవంతం చేస్తున్నట్లు రిపోర్టులు పేర్కొన్నాయి. ఈ కుట్రలకు పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల నుంచే మానవవనరులు, బంగ్లాదేశ్-నేపాల్‌లకు మత ప్రేరేపిత వలసల రూపంలో పంపబడుతున్నట్లు ఇంటెలిజెన్స్ తెలిపింది. అంతేకాకుండా, ఈ ఉగ్ర స్థావరాల నిర్మాణానికి, నిర్వహణకు టర్కీ నుండి నిధులు ప్రవహిస్తున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా నిఘా అధికారులు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారత్ సరిహద్దుల్లో ఉగ్రవాద మౌలిక వసతులను నిర్మించడమే కాక, అక్కడ నుండి రాడికలైజేషన్, స్లీపర్ సెల్స్‌ను సృష్టించడం పాక్ ఉద్దేశ్యం. భారత్ ఇప్పటికే హైఅలర్ట్‌లోకి వెళ్లి నిఘా, భద్రతా బలగాల సమన్వయాన్ని బలోపేతం చేసింది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కు రంగం సిద్ధం

పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్వయంగా పరిశీలించారు. భద్రతా విషయంలో ఏ చిన్న లోపం జరగకుండా, ఈసారి ప్రత్యేకంగా డ్రోన్ల సహాయంతో పోలింగ్ ప్రాంగణాల పర్యవేక్షణ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని, ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్ మాత్రమే జారీ చేశామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలు, ఓటర్లలో భారీ ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మూడు పార్టీలు గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ప్రచార యుద్ధం ముగిసిన నేపథ్యంలో, ఓటర్లు ఏ పార్టీకి మద్దతు తెలుపుతారన్నది ఆసక్తికర ప్రశ్నగా మారింది. రేపటి పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ పూర్తయ్యాక ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుండగా, ఫలితాలు వెలువడేంత వరకు జూబ్లీహిల్స్ రాష్ట్ర రాజకీయాల హాట్‌స్పాట్‌గా నిలవనుంది.

## అందెశ్రీ మృతి తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు : సీఎం చంద్రబాబు


వార్త తెలిసి మానసిక వేదనకు గురయ్యానని పేర్కొన్నారు. తెలుగు సాహితీ రంగానికి, తెలంగాణ ఆత్మగౌరవ భావజాలానికి అందెశ్రీ చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని సీఎం తెలిపారు. "జయ జయహే తెలంగాణ" గీతం ప్రతి తెలుగు వాడిలో గర్వాన్ని నింపిందని, ఆయన రచనలు ప్రజలలో స్ఫూర్తి నింపాయని చంద్రబాబు గుర్తుచేశారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## కేఏ పాల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

వ్యక్తం చేసింది. తరచూ పిటిషన్లు వేసి మీడియా ప్రచారం పొందడానికే ప్రయత్నిస్తున్నారనే వ్యాఖ్యలు చేస్తూ ధర్మాసనం చివాట్లు పెట్టింది. ఏ సమస్య వచ్చినా నేరుగా సుప్రీంకోర్టుకే రావడం సరైన విధానం కాదని, ముందుగా హైకోర్టు ద్వారానే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న అనంతరం కోర్టు కేఏ పాల్ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీకు నిజంగా ప్రజల ప్రయోజనం ముఖ్యం అయితే సరైన న్యాయపద్ధతి అనుసరించాలి. ప్రతి విషయాన్నీ నేరుగా సుప్రీంకోర్టుకు లాగడం సరికాదు.

మంగళవారం
11 - 11 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఎనిమిది గంటల పని విధానాన్నే కొనసాగించాలి



మనగళం, కర్నూలు సిటీ : ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కొనసాగుతుంటే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పింది తడవుగా కార్మికుల శ్రమను దోచుకునేందుకు 10 గంటల పని విధానాన్ని నేటి నుండి అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం సరైనది కాదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, కల్లా మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శులు దర్శనం లక్ష్మణ్, వెన్న. బాల వెంకట్ తప్పుపట్టారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రోజుకు 24 గంటలు ఉంటే 10 గంటల పాటు పనులు చేయాలని చెప్పడం అంటే పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను దోచుకోండని తలుపులు తీయడమే అని విమర్శించారు. కార్మికులు పనులు చేయలేక కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవడంలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. కార్మికుల,ఉద్యోగుల శ్రమను దోచుకున్న ప్రభుత్వాలు గతంలో కూలిపోయాయని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం లక్షలాది మంది కార్మికుల ప్రాణాలు అర్పించి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కడం అంటే తన గొయ్యిని తనే తవ్వుకుని భూస్థాపితం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్మికులను,ఉద్యోగులను ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు కార్మికులను రోబోలాలా చూడడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవకపోతే కార్మికులు, ఉద్యోగులు కలిసి కూటమి ప్రభుత్వాన్ని సమాధి చేస్తారని హెచ్చరించారు.

# 13 నుంచి సీపీఐ జిల్లా కార్యవర్గం సమితి సమావేశాలు

మనగళం, కర్నూలు సిటీ : సీపీఐ జిల్లా కార్యవర్గం సమితి సమావేశాలు నవంబరు 13, 14 తేదీల్లో కర్నూలు లో సీఆర్ భవన్ నందు జరుగుతాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, రామచంద్రయ్య, ఏ.శేఖర్ హాజరవుతారన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లా సమగ్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తదితర అంశాలపై చర్చిస్తామని, నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకి శిక్షణ ప్రారంభించాలి



మనగళం, కర్నూలు సిటీ : 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకి శిక్షణ తక్షణమే ప్రారంభించాలని కోరుతూ ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2022 నవంబరులో 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు, ఫిజికల్, మెయిన్స్, మెడికల్ ప్రక్రియలు పూర్తిచేసినప్పటికీ ఇప్పటివరకు శిక్షణ ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు. 6,100 మంది అభ్యర్థులు అర్హత సాధించి నాలుగేళ్లు గడిచినా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా శిక్షణ నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వారికి శిక్షణను ప్రారంభించడంతోపాటు రాష్ట్రంలో పోలీస్ శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు, నాయకులు చంటి ఉషన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కి 23 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్, డిసిపి వెంకటరమణ, ఆర్ఓ జునైద్, కార్యదర్శి నాగరాజు, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు దితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాంట్రాక్ట్ 2 ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఏఎన్ఎం 2 యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఏఎన్ఎం 2 యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు రవీన జ్యోతి, సీఐటీయూ నగర అధ్యక్షులు నగేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 1,300 మంది ఏఎన్ఎం 2 ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోవిడ్ కాలంలోనూ క్షేత్రస్థాయిలో 2 ఎఎన్ఎంలు సేవలందించారని గుర్తు చేశారు. ముఖ్యంగా వర్క్ ఎడ్జెస్ట్మెంట్ పేరుతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న 2 ఎఎన్ఎంలను సుదూర ప్రాంతాలకు, ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన వేరే జిల్లాలకు బదిలీ చేశారు. దీని వలన దాదాపు మూడేళ్లుగా ఆర్థికంగా, మానసికంగాను రెండవ ఎఎన్ఎంలు ఇబ్బందులు పడుతున్నారు. వీరి పరిస్థితిని పరిశీలించి వారి వారి ప్రాంతాలకు తిరిగి పంపవల్సిందిగా కోరుతున్నాము. గతంలో మాదిరిగా యూనిఫామ్, యూనిఫామ్ అలవెన్సు చెల్లించాలని, ఇన్సెంటీవ్లను ఎఎన్ఎం లకే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ గైడ్లెన్స్ ప్రకారం హెచ్ఐర్ పాలసీని అమలు చెయ్యాలి. సెకండ్ ఎఎన్ఎం ల వేతనాలలో ఎస్ఆర్ఎస్ పేరుతో టెక్నికల్ సమస్యల పేరుతో వేతనాలలో కోత విధించడాన్ని నిలుపుదల చేయాలి. క్షేత్రస్థాయి సిబ్బంది అయిన సెకండ్ ఎఎన్ఎం లకు ఎస్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి. 180 రోజులు చైల్డ్ కేర్ లీవ్లు ఇవ్వాలి. హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలుచెయ్యాలి. కాంపేష్నెట్ అపాయింట్మెంట్స్ ఇవ్వాలి 2014 లోగా జాయిన్ అయ్యి పనిచేసిన సెకండ్ ఎఎన్ఎం లను యూరోపియన్ స్కీం ఎఎన్ఎంల వలే రెగ్యులర్ చెయ్యాలి. 2014 తరువాత జాయిన్ అయ్యి నేటికి సేవలందిస్తున్నవారిని కూడా రెగ్యులర్ చెయ్యాలి. సచివాలయ హెల్త్ సెక్రటరీల ఖాళీలలో ప్రాధాన్యతను ఇచ్చి సెకండ్ ఎఎన్ఎం లను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కోశాధికారి సాయిబాబా, ఏఎన్ఎం 2లు హేమలత నాగలక్ష్మి, అనురాధ, బేబీ, రాధమ్మ, దామోదరమ్మ, టీ.కే అనాధ, రమణమ్మ, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, జమ్ములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచుదాం

**– డేటా ఆధారిత పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టండి – అధికారులను ఆదేశించిన నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

మనగళం, నంద్యాల: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ నంద్యాల జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సీజీఆర్ఎస్ హాల్లో అధికారులతో సమీక్షించారు. డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల అమలులో డేటా ఆధారిత పాలన కీలక పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా ప్రతి శాఖాధికారి తమ పనితీరును మెరుగు పరచుకొని మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈనెల 6వ తేదీ సీఎం నిర్వహించిన డేటా ఆధారిత పాలనపై వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా పాల్గొనని కొంతమంది అధికారుల పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం 20 ముఖ్య అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించిందని తెలిపారు. అధికారులు తమ దృక్పథాన్ని మార్చుకుని పనిదిశను మెరుగుపరచుకోవడంతో పాటు సిబ్బందిని సమర్థంగా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయ పనితీరును పరిశీలించేందుకు ట్రాకింగ్ వ్యవస్థను జిల్లా స్థాయిలో అమలు చేస్తామని ఆమె తెలిపారు. తదుపరి రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ విధానం అమలు చేయనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 513 కీలక పనితీరు సూచికల్లో 449 అనుకూల సూచికలు, 64 ప్రతికూల సూచికలు ఉన్నాయని, వాటి ఆధారంగా ప్రతి శాఖ ప్రగతిని పర్యవేక్షిస్తామని ఆమె వివరించారు. ప్రతి నెల మండల స్థాయిలో 5వ తేదీలోగా, జిల్లా స్థాయిలో 8వ తేదీలోగా సంబంధిత శాఖలు డేటాను నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. ప్రతి ఫోరంలో, ప్రతి వేదికలో శాఖ ప్రగతిని ప్రజలకు వివరించే అలవాటు కలిగి ఉండాలని సూచించారు. డేటా ఆధారిత పాలన





ఇప్పుడు అత్యంత కీలకమైన పరిపాలనా మార్గదర్శకంగా మారిందని, ప్రజలకు సత్వరమైన, సమర్థమైన సేవలు అందించడమే అధికారుల ప్రధాన లక్ష్యం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలి


**– రీ ఓపెన్ కేసులు ఉండకూడదు – జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : పీజీఆర్ఎస్ లో నచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోను గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పబ్లిక్ హెల్త్ లో రీ ఓపెన్ శాతం 50 శాతం ఉందన్నారు. రీ ఓపెన్ కేసులు ఉండకూడదని, రీ ఓపెన్ కేసుల శాతం 0 ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, డి ఎం హెచ్ ఓ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ లో ఆడిట్ ప్రక్రియ ఎక్కువ పెండింగ్ లో ఉందని, అర్జీలను ఆడిట్ చేయడంలో అలసత్వం ఉండకూడదన్నారు. ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అర్జిదారులతో స్వయంగా మాట్లాడి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సీఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 9, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7,సర్వే ఏడి వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 2, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద 2, సివిల్ సప్లైస్ వద్ద 2, పంచాయతీ రాజ్, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పార్కులు కబ్జాకాకుండ రక్షించండి

మనగళం, కర్నూలు సిటీ : నగరంలోని నిర్మల్ నగర్, గురురాఘవేంద్ర నగర్, గీతా నగర్ పరిధిలో ప్రజల కోసం కేటాయించిన పార్కు భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్, రవికుమార్ , మాదాసి కురువ సుంకన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎల్పీ%-%121/1981 పేరుతో ఆమోదించబడిన లేఅవుట్‌లో మొత్తం 19.66 ఎకరాలు ఉండగా,అందులో 1.01 ఎకరాలను పార్కు/ఓపెన్ స్పేస్ కోసం కేటాయించారన్నారు. 301/బీ, 302, 302/2, 304/1, 305/2, 284/5, 286/1, 287/1 సర్వే నంబర్లలో ఈ లేఅవుట్ ఉందన్నారు. అయితే కబ్జాదారులు బోగస్ డాక్యుమెంట్లు రూపొందించి ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో కల్లూరు మండలంలో పనిచేసిన కొంతమంది రెవెన్యూ అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది కూడా ఈ అక్రమార్కులకు అండగా నిలిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఆ భూమి విలువ రూ.25 నుండి 35 కోట్లకు పైగా ఉంటుందని అన్నారు. కల్లూరు గ్రామపంచాయతీ నగరపాలక సంస్థలో విలీనమైన నేపథ్యంలో పార్కు భూమిని రక్షించాల్సింది మున్సిపల్ కార్పొరేషన్ అయితే



ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోందన్నారు. పార్కు భూములపై జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ విచారణ చేపట్టాలని , రికార్డుల పరిశీలన చేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని భూమిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భరత్,గణేష్,భూషణ్ పాల్గొన్నారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మనగళం, కర్నూలు క్రైం : బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని, ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. కర్నూల్ కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు. ఫిర్యాది దారులతో స్వయంగా సమస్యలను తెలుసుకున్న జిల్లా ఎస్పీ త్వరలో పరిష్కరించి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 99 ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు తెలిపారు.

**ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేశారు...**

నేను బయో మెడికల్ కోర్సు పూర్తి చేశాను. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు, సి.క్యాంపు కు చెందిన రాఘవరెడ్డి లక్ష రూపాయలు తీసుకొని మోసం చేశాడని అనంతపురం జిల్లా, తాడిపత్రికి చెందిన నరసింహులు ఫిర్యాదు చేశారు. నాకు తెలిసిన నవీన్ కుమార్ కువైట్ లో పని చేస్తున్నాడని, వీసా ఇప్పిస్తానని చెప్పి రూ. 30 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, లక్ష్మీనగర్ కు చెందిన సాధిక్ ఫిర్యాదు చేశారు. ప్రియాంక, దీలిప్ లు కలిసి బెంగుళూరులోని బుజ్ వర్క్ లో ప్రవేట్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 17 లక్షలు, హైదరాబాద్ కు చెందిన శ్రీకాంత్, వేణులు కలిసి ఆస్ట్రలైట్ కంపెనీ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ .12 లక్షలు తీసుకుని చాలా మంది యువకులను మోసం చేశారని కర్నూలు, జోహారాపురానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. తాను రాత్రి వేళ రొట్టెలు చేసి అమ్మి సంపాందించిన డబ్బులలో రూ .2,500 ప్రతినెలా శంకర్ అనే వ్యక్తి కర్నూలు పాతబస్టాండ్ దగ్గర దీపక్ లక్కీ గోల్డ్ స్కీమ్ పేరుతో కట్టించుకున్నారు. తిరిగి డబ్బులు ఇవ్వలేదు, బంగారం ఇవ్వలేదు. మోసం చేసి వెళ్ళి పోయాడని, న్యాయం చేయాలని కర్నూలు, సి. క్యాంపుకు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు. నా ఆరోగ్యం సరిగా లేదు, మూడవ కుమార్తె ధనలక్ష్మీ నా ఇంటిని ఆక్రమించుకోవాలని నన్ను ఇంటి నుంచి బయటికి పంపించిందని, న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన నరసమ్మ ఫిర్యాదు చేశారు. 22 నెలల నుండి ఇంటి బాడుగ (అద్దె) ఇవ్వకుండా, ఇళ్ళు ఖాళీ చేయకుండా లక్ష్మీదేవి ఇబ్బందులకు గురి చేస్తోందని, న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన పెద్దఅయ్యమ్మ ఫిర్యాదు చేశారు. ఆదోని డిమార్ట్ వెనుకభాగంలో రోడ్డు వర్క్ చేసి నిలిపిన నా టిప్పర్ ఏపీ39టిజె5609 ను దుండగులు దొంగలించారని, న్యాయం చేయాలని ఆదోనికి చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కల్లూరు మండల పరిధిలోని బొల్లవరం, ఓర్వకల్లు మండల పరిధిలోని మీదివేముల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వైసీపీ జల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు కర్నూలు కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి కాటసాని కలెక్టర్ డాక్టర్ సిరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు అర్బన్ 28వ వార్డు కార్పొరేటర్ నారాయణ రెడ్డి, పాలకొలను రమేష్, బొల్లవరం చాంద్ బాషా, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి




మనగళం, కర్నూలు సిటీ : ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఓ పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని, ప్రతిఒక్కరూ నియంత్రణలో ఉంచుకోవాలని కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ సూచించారు. పంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా సోమవారం కర్నూల్ మెడికల్ కాలేజీ లో సీఎంఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధుమేహం నియంత్రణ అంటే కేవలం చక్కర తగ్గించడం ఒక్కటే కాదని, తీసుకునే ఆహారం, మానసిక ప్రశాంతత పరిస్థితులు ప్రభావితం చేస్తాయన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలని, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఏడీఎంఈ, ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇది శరీరంలోని అనేక భాగాలపై ప్రభావం చూపుతుందని, ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. అనంతరం ఎండోక్రినాలజీ నిపుణులు డా తిరుమాలాచారి, రిటైర్డ్ సూపరిండెంట్, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.తిరుమల చారి, ఎండోక్రినాలజీ డా.బీ ట్రైస్ డయాబెటిక్స్ గురించి విపులంగా వివరించారు. కార్యక్రమం లో ఎండో క్రోనాలజీ విభాగతిపతి, డా.శ్రీనివాసులు, డా. బీట్రైస్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ మెడికల్ కాలేజ్ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. పీజీ విద్యార్థులు డా. ముస్తాక్ అహ్మద్, డా. బి. హేమంత్ ఢిల్లీ లో జరిగిన జాతీయ మైక్రోబయాలజీ సదస్సు %-% మైక్రోకాన్ 2025 లో పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ సోమవారం అభినందించారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. రెణుకా దేవి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల గౌరవాన్ని మరింతగా పెంచారన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కోడుమూరు : పీఎం నరేంద్ర మోడీ పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్, బెస్త ఈరన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండలానికి సంబంధించి బాలజీనగర్ లో ఉన్న బీజేపీ కార్యాలయంలో వారు పీఎం విశ్వకర్మ యోజన కోసం దరఖాస్తులు స్వీకరించారు. 38, 39, 40 వార్డుల పరిధిలోని మహిళా రజక వృత్తిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తులను ప్రోత్సహించేందకు కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులందరికీ ఈ పథం వర్తింపచేసేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి, జె సుజాత, మాధవి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అర్జిదారుడితో అధికారులు స్వయంగా మాట్లాడాలి

**– లాగిన్ లోకి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్ , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ అంశాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ఎంతో దూరం నుండి పిజిఆర్ఎస్ కి వచ్చి అర్జీలు ఇస్తున్నారని, జిల్లా అధికారులు బాధ్యతతో, మానవతా కోణంలో వారి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అధికారులు స్వయంగా అర్జిదారులకు కాల్ చేసి మాట్లాడి వారి సమస్యను వివరించి ఎండార్స్మెంట్ స్వయంగా లేదా వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. అదే విధంగా ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అటువంటివి జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రీ ఓపెన్ లాంటివి కూడా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా విజయవాడ సిఎంఓ కార్యాలయం నుండి చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు కలెక్టర్ తో మాట్లాడుతూ అర్జీదారులకు హెచ్వోడీలు స్వయంగా కాల్ చేసి మాట్లాడి ఏదైనా పరిష్కరించలేకపోయినట్లైతే ఎందుచేత పరిష్కరించలేకపోతున్నాము అనే విషయాన్ని వారికి వివరించాలని, ఎండార్స్మెంట్ స్వయంగా ఇవ్వాలని , ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేయకూడదని అని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పురోగతి పై కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ లను ఆరా తీశారు... బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు శ్రీ సూర్య నారాయణ స్వామివారి దేవాలయంలో సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. షష్ఠి కలసి ఉన్న శుభ సందర్భంగా షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత విశేషంగా పూజలు, అర్చనలు,సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# చదువుతోనే గౌరవ మర్యాదలు లభిస్తాయి






మనగళం, కర్నూలు సిటీ : చదువుతోనే సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని సంపత్ నగర్ లో ఉన్న ఉర్దూ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చిల్డ్రన్స్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎంపీ, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను తిలకించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన తాను చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఇక గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వి సుబ్బారెడ్డి కళాశాల అధినేత కే.వి సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళవారం
11 - 11 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

అందెశ్రీకి వీడ్కోలు..

– అందెశ్రీ వెళ్లిపోయారు%ొ% తెలంగాణ మనసుకు మాటలు రావట్లేదు

తెలంగాణ ఆవిర్భావంలో గీతంలా నడచిన గొప్ప కవి అందెశ్రీ ఇక లేరన్న వార్త ఈ నేల మనసును ఛిద్రమైంది. అకస్మాత్తుగా కుప్పకూలిన ఆయన, వైద్యుల చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారన్న సమాచారం ప్రజల్లో విషాదాన్ని పెంచింది. తెలంగాణ ప్రజలు ఈ వార్త వినగానే నిశ్శబ్దంలో మునిగిపోయారు. మాటలు రావడంలేదు%ొ% ఊపిరి బిగుసుకుపోతుంది.

ఒక కుటుంబ పెద్దను కోల్పోయినట్టు, ఒక పేరున్న కవిని కోల్పోయినట్టు, ఒక ఉద్యమాశయాన్ని మోసిన మనిషిని కోల్పోయినట్టు తెలంగాణ ప్రతి ఇంట్లోనూ ఈ రోజున బాధ అలుముకుంది. ఊరూరా, తల్లి తన బిడ్డను కోల్పోయిన వేదన గాలిలో వినిపిస్తుంది. ఆయన పేరును పలికితేనే ప్రజల గొంతు కంపిస్తోంది. ఎందుకంటే అందెశ్రీ కేవలం కవి కాదుమన హృదయాలకు దగ్గరైన వ్యక్తి.

పోరాటకాలంలో తెలంగాణ ప్రజలు గాయపడినప్పుడు, బాధతో అరిచినప్పుడు, ఆ కేకలకు అక్షరాలుగా సహాయం చేసిన వ్యక్తి అందెశ్రీ. మన ఆవేదనను మనకన్నా బాగా పలకరించిన మాటలతో ప్రపంచానికి వినిపించిన అరుదైన అక్షరకారుడు. ప్రజల కన్నీటిని పద్యంగా మలిచి, ప్రజల ఆశల్ని గీతంగా మార్చి, తెలంగాణ ఆత్మను పదాలలో నిలిపిన మహానుభావుడు. ఆయన కలం మనకు అండగా నిలిచిన రోజులు మరువలేనివి.

ఎవ్వరూ మాట్లాడలేని రోజుల్లో, తెలంగాణ మాట తడబడిన రోజుల్లో, మన కోసం గళం విప్పిన తొలి స్వరం అందెశ్రీది. ఆయన రాసిన ప్రతి పదం, ప్రతి వాక్యం, ఉద్యమంలో అగ్నిని రగిలించింది. నాయకుల ప్రసంగాలకన్నా ఆయన గీతం ప్రజల రక్తంలో ఎగసి పడ్డది. కవిత్వం కూడా యుద్ధాస్త్రం అవుతుందని, ఒక మాట కూడా వేలమందిని లేపగలదని ఆయన నిరూపించారు.

అభిమానం లేదనుకోవడం కాదు, ఆయనకు ప్రజల ప్రేమ సముద్రంలా లభించింది. కానీ ఆ ప్రేమను ఎప్పుడూ తనకే అన్నట్టు ఎగరలేదు. గెలుపులు ఆయనను మార్చలేదు, ప్రశంసలు అతిశయాన్ని పెంచలేదు, పురస్కారాలు అతని హృదయాన్ని గట్టిగా చేయలేదు. అదే అందెశ్రీని గొప్ప మనిషిగా నిలబెట్టింది. తెలంగాణ కోసం రాసిన పాదాల్లో ఆయన గుండె చప్పుళ్లు వినిపించేవి.

ఈరోజు అందెశ్రీ మృతదేహం చూస్తూ, వేలాది మంది నిలబడతారు. కానీ ఆయనతో మాట్లాడాలని, ఒక్కసారి నవ్వుతూ చేతులు చాపాలని కోరుకున్న ఆ క్షణం ఇక రాదు అనే నిజం గుండెను ముక్కలు చేస్తోంది. ఆయన చదివిన కవితలు, ఆయన పలికిన మాటలు, ఆయన నవ్వుతూ చెప్పిన తెలంగాణ ప్రేము ఇప్పుడు జ్ఞాపకాల్లో మాత్రమే మిగిలిపోతున్నాయన్న ఆలోచనే భరించలేనిది.

తెలంగాణలో ఎన్నో మరణాలు జరిగాయి%ొ% ఎన్నో ప్రముఖులు వెళ్లిపోయారు%ొ% కానీ అందెశ్రీ మరణం ఒక వ్యక్తి మరణం కాదుఒక భావజాలానికి, ఒక యుగానికి, ఒక తెలంగాణ ఆత్మస్వరానికి పగిలిన దెబ్బ. ఆయన లేరు అనేది తెలంగాణ కి భరించలేనంత పెద్ద వేదన. ప్రజలు మాటలు రాయలేక, ఆవేదనను గొంతులోనే బంధించుకుని, నిశ్శబ్దంగా కన్నీళ్లు కారుస్తున్నారు.

రోజు రోజుకీ మనం కోల్పోతున్న నిజమైన మానవ విలువల్లో, అందెశ్రీ మనకు మనసును మళ్లీ మనుషులవైపు తిప్పిన మనిషి. ఆయన రాసిన పదాలు మన్ని మనం గుర్తు చేసుకున్నాయి. తెలంగాణ అనే పేరుకు ఆత్మ ఉందని ఆయన కవిత్వమే మనకు అర్థం చేసింది. మన మట్టిపట్ల ఉన్న గౌరవాన్ని ఆయన మాటలు మళ్లీ మళ్లీ మేల్కొల్పాయి.


ఈరోజు ఆయనను చివరిసారి చూసేందుకు వేలమంది చేరతారు. కానీ మనసు అడిగే ఒక్క ప్రశ్నఎందుకు ఇంత త్వరగా? ఇంకా ఎంత రాయాల్సి ఉంది%ొ% ఇంకా ఎంత ప్రేమ పంచాల్సి ఉంది%ొ% ఇంకా ఎంత తెలంగాణ మనసు తడిపేయాల్సి ఉంది%ొ% ఈ ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఏం చెప్పినా బాధ తగ్గదు. తెలంగాణ ప్రజల హృదయం ఖాళీ అయిపోయినట్టుంది. గతం చెప్తుంది శరీరం వెళ్లిపోతుంది, వ్యక్తి మరిచిపోతారు. కానీ అందెశ్రీ వంటి వారు మాత్రం చరిత్రలో కాదు. ప్రజల హృదయంలో జీవిస్తారు. ఆయన తిరిగి రారు%ొ% కానీ ఆయన రాసిన పదాలు, ఆయన పాడిన తెలంగాణ ప్రేమ, ఆయన కలలో ఊహించిన తెలంగాణ ఇవి ఎప్పటికీ మరణించవు. అందెశ్రీ, మీరు వెళ్లిపోయినా మీ ప్రేమ మనలో మిగిలిపోయింది. మిమ్మల్ని మర్చిపోలేదు... మర్చిపోదు.

## బిజెపి నేత తంగిరాల అశోక్ రెడ్డికి మూడు నియోజకవర్గాల ఇన్చార్జ్ బాధ్యతలు



ప్రకాశం జిల్లా, నవంబర్ 10: భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డిని ఎర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల ఇన్చార్జిగా నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసులు పత్రికా ప్రకటనలో తెలిపారు. గతంలో అమలులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జి వ్యవస్థను రద్దు చేస్తూ, కొత్తగా జిల్లా ప్రధాన కార్యదర్శులకు నియోజకవర్గాల బాధ్యతలను అప్పగించడం జరిగింది. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో కీలకమైన ఈ మూడు నియోజకవర్గాలకు తంగిరాల అశోక్ రెడ్డిని నియమించడం వల్ల బిజెపి పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ నియామకం ద్వారా పార్టీ పునాది మరింత బలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మద్యం సేవించే వాహనం నడిపిన యువకుడికి జైలు శిక్ష




ఆదోని పట్టణంలోని యువకుడు మద్యం సేవించి వాహనం నడిపినందుకుగాను 15 రోజులు జైలు శిక్ష విధించిన ఘటన ఆదోని పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్ వి ఎస్ ఐ తెలిపిన వివరాల మేరకు.. మద్యం చేవించి వాహన నడిపిన ఆదోని కి చెందిన %దీ% దాదా ఖలంధర (27 )అనే వ్యక్తికి 15 రోజులు జైలు శిక్షను రెండవ అదనపు కోర్టు విధించినట్లు తెలిపారు

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల







మన గళం బేతంచర్ల మండల పరిధిలోని యం. పెండకల్ మరియు ముద్దవరం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన పద్ధతులు మరియు భవనాల స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థితిని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## జగనన్న కాలనీ ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని డోన్ ఎమ్మార్వోకువినతి

మన గళండోన్ పట్టణంలోని ఏఐవైఎఫ్ నాయకులు తాసిల్దారు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉడుములపాడు గ్రామ సమీపంలో మరియు దొరపల్లి గ్రామ సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి హౌసింగ్ సాంక్షన్ చేయడం జరిగింది అని కానీ కొంతమందికి పంపిణీ చేసిన ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణానికి అనుగుణంగా లేనందువలన అప్పటి సచివాలయం అధికారులు వాటిని క్యాన్సిల్ చేసి మరోచోట ఇంటి స్థలాలు చూపిస్తామని చెప్పడం జరిగింది కానీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పుడు ఇంటి స్థలాల కోసం అప్లై చేసుకునేందుకు సచివాలయాలకు వెళితే సచివాలయం అధికారులు మీ పేరు మీద గతం ప్రభుత్వంలోని ఇంటి స్థలం వచ్చింది ఇప్పుడు ఇవ్వడం కుదరదు అని చెప్పడం జరుగుతోంది అని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో గత వైసిపి ప్రభుత్వం లో నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి అనుగుణంగా లేనటువంటి అన్ఫిట్ అయినటువంటి స్థలాలు ఇచ్చారని వాటిని రద్దుచేసి ఇప్పుడు మా ప్రభుత్వంలో ఆ లబ్ధిదారులందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో

మూడు సెంట్లు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారని కానీ సచివాలయాలకు వెళ్తే అక్కడ కొత్త స్థలాలకు అప్లై చేయడానికి ఎటువంటి అవకాశం లేదని గతంలోని మీకు స్థలం వచ్చింది కాబట్టి ఇప్పుడు మేము ఏం చేయమని ప్రజల్ని వెనక్కి పంపిస్తా ఉన్నారని వారన్నారు అదేవిధంగా చాలామంది ప్రజలకు కనీసం ఇల్లు ఇంటి స్థలం



లేనటువంటి వాళ్లకి ఆన్లైన్లో ఇంటి స్థలం ఉన్నట్టు ఇల్లు ఉన్నట్టు చూపిస్తుందని దీనివల్ల నిజమైన నిరుపేదలకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడింది కావున తక్షణమే ఈ సమస్యను గుర్తించి ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షాన లబ్ధిదారులను సమీకరించి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డోన్ మండల కార్యదర్శి పృథ్వి కుమార్, మండల సహాయ కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి రజాక్, నాయకులు ఖాదర్ బాషా పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు భూమి పూజ



మనగళం, కల్లూరు అర్బన్ : కల్లూరు అర్బన్ 32 వ వార్డు పరిధిలోని చెన్నమ్మ సర్కిల్,శర్మ నగర్ లో సోమవారం అభివృద్ధి పనులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజ చేశారు. రూ. 8 లక్షలతో చేపట్టనున్నడ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్య భూమి పూజ చేశారు. అదేవిధంగా కల్లూరు అర్బన్ 29 వ వార్డ్ వీవీఎస్ ఫంక్షన్ హాల్ లోనూ రూ.1.52 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ కాలువలు, తాగు నీటి పైపు లైన్ ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమం లో టైలర్ నాగరాజు, రవి ప్రకాష్ రెడ్డి, ఎన్వీ రామకృష్ణ, శ్రీనివాసరావు,



వీరేంద్ర, శైలజ యాదవ్, ప్రభాకర్ యాదవ్, ఫిరోజ్, రాములమ్మ, పుల్లయ్య గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్, అయ్యపు రెడ్డి, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి అందెశ్రీ గారికి నివాళులు అర్పించిన...



మనగళం, గద్వాల : లాలాపేటలోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ప్రజాకవి అందెశ్రీ పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరితమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా కళలకు, ఉద్యమాలకు అందెశ్రీ చేసిన సేవలనుఈ సందర్భంగా సరితమ్మ గుర్తు చేశారు. 'జయ జయహే తెలంగాణ' గీతం ఉన్నంత కాలం అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా ఉంటారని కొనియాడారు.

## ఆదోని అభివృద్ధికి సహకరించాలి



– జిల్లా ఇన్చార్జ్ మంత్రికి టిడిపి నాయకులు వినతి

కర్నూలు జిల్లా ఆదోని : ఆదోని అభివృద్ధి కొరకు ప్రత్యేక నిదులిచ్చి అభివృద్ధి కొరకు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు రాష్ట్ర కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తదితరులు. సోమవారం అమరావతిలో వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఆదోనిలో నాలుగు మండలాల విభజించి ఆదోని ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా ఏర్పాటు చేయాలని అలాగే నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని వాటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు.

# రీఓపెన్ దరఖాస్తులను పరిష్కరించండి

- అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను మెరుగుపరచాలి
- పెండింగ్ ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాముునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సమయానుకూల చర్యలు తీసుకోవాలని, అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లను స్పష్టంగా, నాణ్యంగా రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నందున, రెవెన్యూతోపాటు ఇతర శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు 580 రీఓపెన్ దరఖాస్తులు నమోదు కాగా, వాటిలో ఎక్కువ శాతం బండి ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కొత్తపల్లి, రుద్రవరం, డోన్, గడివేముల, బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయాలు, ఆత్మకూరు, నంద్యాల ఆర్డీఓ కార్యాలయాల్లో ఉన్నాయన్నారు. వీటన్నింటినీ వారం రోజుల్లో క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా 56 అర్జీలు సంబంధిత తాసీల్దారులు తమ లాగిన్ లో చూసుకోలేదని... ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే విఐపి గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐ) కు సంబంధించిన డేటా అప్లోడ్‌లో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. అలాగే మొబైల్ టవర్ల భూసేకరణ పెండింగ్ కేసులు, అలాగే ఈ-క్రాప్ సూపర్ చెక్‌లో పెండింగ్‌లో ఉన్న పొలాలను జియో ట్యాగింగ్ ద్వారా పూర్తి చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

తనపేరున ఆన్ లైన్ లో నమోదు చేయించండి : తనకు సర్వే నంబర్ 230-1బిలో ఉన్న 2 ఎకరాలు 4 సెంట్ల భూమి ఉందని, పేరున ఆన్లైన్‌లో నమోదు చేయాలని బండి ఆత్మకూరు మండలం, ఈర్నపాడు గ్రామ అర్జీదారు ఎస్. రామయ్య వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్ 145లో ఉన్న తన భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించి, వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామస్తుడు టి. అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్ 166-1లో ఉన్న భూమిలో కేవలం 1.25 సెంట్లు మాత్రమే ఆన్లైన్‌లో నమోదు అయ్యిందని బేతంచెర్ల మండలం, మద్దికుంట గ్రామస్తుడు ఎం. సూర్యుడు వినతి పత్రం అందజేశారు. మిగిలిన భూమి ఆన్లైన్ రికార్డుల్లో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయించాలని విన్నవించారు. అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.


# మహిళల డిజిటల్ సాధికారతకు డీజీ లక్ష్మి పథకం

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డీజీ%-%లక్ష్మి పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు డిజిటల్ సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ అనంతరం డీజీ లక్ష్మి పథకంపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతి పట్టణ స్థానిక సంస్థ (యూఎల్బీ) పరిధిలో సాధారణ సేవా కేంద్రాలు (సీఎస్సీ) ఏర్పాటు చేయబడతాయని, వీటిని అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళలు తమ నివాస ప్రాంతాల నుంచే ప్రభుత్వ డిజిటల్ సేవలను ప్రజలకు అందించడం ద్వారా ఉపాధి పొందగలుగుతారు. డీజీ-లక్ష్మీ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనకు డిజిటల్ సాధికారతకు నూతన మార్గం చూపుతుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు డిజిటల్ సేవల సరఫరాదారులుగా మారి తమ కుటుంబాలకు ఆదాయ వనరులు సృష్టించుకుంటారని తెలిపారు. నంద్యాల జిల్లాలో మొత్తం ఆరు మునిసిపాలిటీలలో 9,710 స్వయం సహాయక సంఘాలు ఉండగా, వాటిలో 83,294 మంది మహిళా సభ్యులు ఉన్నారని వివరించారు. ఈ పథకం కింద ప్రతి 250 పేద కుటుంబాలకు ఒక కియోస్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని తెలిపారు. జిల్లాలోని 324 స్లం లెవెల్ సమాఖ్యల్లో (ఎస్ఎల్ఎఫ్ఎస్) డీజీ%-%లక్ష్మి కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయబడి, 324 మంది మహిళలు డిజి%-%లక్ష్మిలుగా ఎంపికవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కేంద్రాల స్థాపనకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ ఇతర పరికరాల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రూ. 2.50 లక్షల వరకు రుణం అందించబడుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు "మీ సేవా కేంద్రాల" మాదిరిగా పనిచేస్తూ, అందించే సేవలకు అనుగుణంగా డీజీ%-%లక్ష్మిలకు కమిషన్ లభిస్తుందని వివరించారు. ఈ పథకం ప్రధానంగా డిజిటల్ సాధికారత, ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం ఉపాధి, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయడం వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలను సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు. పట్టణ పేద మహిళలు ఈ పథకం ద్వారా డిజిటల్ ప్రపంచంలో భాగస్వాములై తమ జీవిత ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. డీజీ%-%లక్ష్మి పథకం సమర్థవంతంగా అమలు కావడానికి సంబంధిత శాఖాధికారులు, పట్టణాభివృద్ధి సంస్థలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మెప్మా పీడీ వెంకట దాసు పథకం గురించి వివరించారు.

# మార్కెట్ యార్డు పరిధిలోనే దోపిడీ! కాటన్ ఫ్యాక్టరీల ముందు 'పన్ను' దందా!








ఆదోని నవంబర్ 10(మనగలం): నిబంధనలకి కట్టుబడి ఉండాల్సిన చోట... అధికారిక మార్కెట్ యార్డు పరిధిలోనే అన్యాయం జరుగుతోంది! పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి మార్కెట్ కాంట్రాక్టర్, రైతులకు కన్నీళ్లు పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయితెప్పిస్తూ, కాటన్ ఫ్యాక్టరీల ముందు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నాడు.

**గెజిట్ చట్టం కాగితానికే పరిమితమా?**

మున్సిపాలిటీ గెజిట్ స్పష్టంగా చెబుతున్నా... రైతుల ఉత్పత్తులపై శిస్తు వసూలు చేయరాదని! అయినా, ఈ కాంట్రాక్టర్ మాత్రం తన దందాకు అడ్డులేదనుకుని, రైతుల నెత్తిన పన్ను భారం మోపుతున్నాడు.

**రైతన్నల కష్టాలు రెట్టింపు!**

ఇప్పటికే అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నకు, ఈ అక్రమ వసూళ్లు మరో పెనుభారంగా మారాయి.

మార్కెట్ యార్డు పరిధిలోనే చట్టాన్ని ఉల్లంఘిస్తూ జరుగుతున్న ఈ దోపిడీని అధికారులు యంతకాలం పట్టించుకోకుండా ఉంటారు? ఈ అక్రమార్కుడిపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతాంగం ఎదురుచూస్తోంది!

# మంత్రి అచ్చం నాయుడుకి ఘన స్వాగతం



మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడుకి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మౌర్య ఇన్ హోటల్ లో మంత్రి కింజరపు అచ్చం నాయుడుకి పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# టీ - ఐసీఆర్పీ శిక్షణ ప్రారంభం



మనగళం, నంద్యాల: జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎమ్ఎన్ఎఫ్) కార్యక్రమం కింద, ఆర్‌వైయస్‌యస్ - ఏపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ట - ఐసీఆర్‌పీలకు (బ్యాచ్ - 02) ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం నంద్యాల జిల్లాలో ప్రారంభమైంది. ఈ శిక్షణలో నందికొట్కూరు, కోయిలకుంట్ల, డోన్ డివిజన్‌ల నుండి 63 మంది పాల్గొంటున్నారు. మొదటి రోజున ప్రాజెక్టు లక్ష్యాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, టీ - ఐసీఆర్‌పీల బాధ్యతలపై సెషన్లు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయ 9 సూత్రాలు, ఏ - గ్రేడ్ మరియు ఏటీఎం మోడల్స్, పీఎమ్‌డీఎస్/ఆర్డీఎస్, కిచెన్ గార్డెన్ వంటి అంశాలపై క్లాస్‌రూమ్ టీచింగ్‌తో పాటు ప్రాక్టికల్ సెషన్లు కూడా నిర్వహించబడతాయి. శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో మోడల్స్ అమలు, లీడ్ ఫార్మర్ల ఎంపిక, రైతులతో మోడల్స్ వేయించడం, మరియు ఐసీఆర్‌పీల మార్గదర్శక చర్యల ప్రణాళిక రూపొందించబడనుంది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డిపిఎం) శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా టీ - ఐసీఆర్‌పీలు గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ అమలు చేసి, రైతుల మార్పుకు ప్రధాన కారకులుగా నిలుస్తారన్నారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణకు నైపుణ్యం కలిగిన క్యాడర్‌ను తయారు చేయడమే మా లక్ష్యమన్నారు. ఎస్‌హెచ్‌జీలు, వివోలు, ఎమ్ఎస్‌లు వంటి వేదికలను ఉపయోగించి గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి, రైతులకు సంఘాల ద్వారా ఆర్థిక వనరులు అందేటట్లు చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఏడిపిఎం, జిల్లా ఎన్ఎఫ్ఏలు సునంద, రామకృష్ణ, నరేంద్ర, కరీం భాష, డిటిటిలు, టీ - ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

- ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేషన్ వివరాలను పొందుపరచండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళ, నంద్యాల: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేసి పిఆర్ వన్ యాప్ లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేషన్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సేవల అమలు స్థితిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ లలితా బాయి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి ట్యాంక్ శుభ్రత వివరాలు పరిశుభ్రత అనంతరం 15 రోజులకు ఒకసారి "పిఆర్ వన్ యాప్"లో అప్లోడ్ చేయడంతో పాటు క్లోరినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, దాని వివరాలను సమయానుకూలంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే స్వామిత్వ పథకం ఫేజ్%-%2 లో పెండింగ్‌లో ఉన్న గ్రామాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద ఈ శనివారం వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాల్సి ఉందని, బహిరంగ మలమూత్ర విసర్జన నిరోధంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పబ్లిక్ టాయిలెట్స్ అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే ప్రతి పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలిపారు.


# విమానాలను నడుపనున్న ఆకాశ ఎయిర్‌లైన్స్..!




న్యూఢిల్లీ,నవంబర్10, మనగలం : ఆకాశ ఎయిర్ త్వరలో మరికొన్ని దేశీయ, అంతర్జాతీయ రూట్‌లో విమానాలను ప్రారంభించనున్నది. ఈ మేరకు బోయింగ్ నుంచి విమానాలను త్వరగా తీసుకురావాలని ఆశియస్తున్నట్లుగా సీనియర్ ఎయిర్‌లైన్ అధికారి సోమవారం తెలిపారు. ఆకాసా ఎయిర్‌లైన్స్ 2022 ఆగస్టులో తొలిసారిగా కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుతం ఆ కంపెనీకి 30 విమానాలు ఉన్నాయి. 24 దేశీయ, మరో ఆరు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమానాలను నడుపుతుంది. త్వరలోనే ఢిల్లీ నుంచి మరికొన్ని అంతర్జాతీయ విమానాలను ప్రారంభించనున్నట్లు ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ప్రవీణ్ అయ్యర్ పేర్కొన్నారు. ఎయిర్‌లైన్ ప్రస్తుతం ఢిల్లీ నుంచి ప్రతిరోజూ 24 విమానాలను నడుపుతోంది.సింగపూర్, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, వియత్నాం, తాష్కెంట్‌తో సహా వివిధ విదేశీ గమ్యస్థానాలకు విమానాలను నడపాలని ఎయిర్‌లైన్ యోచిస్తుందని అయ్యర్ ఓ బ్రీఫింగ్‌లో చెప్పారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం ఆరు అంతర్జాతీయ నగరాలకు విమానాలను నడుపుతోంది. ఇందులో దోహా (ఖతార్), జెడ్డా, రియాద్ (సౌదీ అరేబియా), అబుదాబి (యూఏఈ), కువైట్ సిటీ, ఫుకెట్ (థాయిలాండ్) ఉన్నాయి. ఎయిర్‌లైన్ మొత్తం 226 బోయింగ్ 737 మాక్స్ విమానాలను ఆర్డర్ చేసింది. అయితే, డెలివరీలో జాప్యం జరుగుతున్నది. బోయింగ్ ఉత్పత్తిని పెంచుతున్నందున కంపెనీకి వేగంగా విమానాలు వస్తాయని ఆశిస్తున్నట్లుగా అయ్యర్ తెలిపారు. అనుబంధ ఆదాయ వృద్ధిపై సంతోషంగా ఉన్నామని.. లోడ్ ఫ్యాక్టర్, విమాన ఛార్జీల పరంగా ప్రస్తుతం సమతుల్యత ఉందని ఆయన వివరించారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# రొమాంటిక్‌గా శర్వానంద్ బైకర్ లుక్..




హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్ ప్రాజెక్టుగా వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం సిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యూజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది.మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా%ౄ% బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

# "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై క్లారిటీ



హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జీటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10%-%14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు.ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

# కొరియన్ భాషలో కూడా నటించాలనుందట..




హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం థామా హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 21న విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. మరోవైపు ఇటీవలే తెలుగులో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్న రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకుంది.తన ఫిల్మోగ్రఫీలో భిన్నమైన సినిమాలుండేలా ప్లాన్ చేసుకునే రష్మిక కొరియన్ సినిమా చేయడంపై అడిగిన ప్రశ్నకు స్పందించింది. అవును.. కొరియన్ డ్రామా చేయాలనుకుంటున్నా. అవి చాలా ఫన్‌గా ఉంటాయి. కానీ వాళ్లు (మేకర్స్)నాకు ఏం ఇస్తున్నారనే దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే నేను స్క్రీన్‌పై ఏం చేయగలనో మీకు తెలుసు.. కథ నాకు సెట్ అవుతుందనిపిస్తే కొరియన్ ప్రాజెక్ట్ చేసేందుకు రెడీనంటూ చెప్పుకొచ్చింది.నాకు కొరియన్ సినిమాలపై ప్రేమ కోవిడ్‌టైంలోనే మొదలైంది. కోవిడ్ సమయంలో నా చేతిలో చాలా టైం ఉంది కాబట్టి కొరియన్ డ్రామాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ప్రతీ కొరియన్ డ్రామా 16 ఎపిసోడ్స్‌గా ఉంటుంది. అంటే మీరు ఒక కొరియన్ ప్రాజెక్ట్‌ను స్క్రీన్‌పై చూడాలంటే రోజులో 16 గంటలు కేటాయించవచ్చన్నది రష్మిక మందన్నా. ఈ కామెంట్స్‌తో ఇక రాబోయే కాలంలో కొరియన్ సినిమాలు కూడా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని రష్మిక హింట్ ఇచ్చేస్తుంది.



# ఆసుపత్రిలో చేరిన బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర..

హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర (89) అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయనను ముంబయిలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఇటీవల ఆయన వయసు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన గత కొద్దికాలంగా సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారు. గత పది రోజుల కిందట ఆయసు ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో ఆయన బృందం హెల్త్ అప్‌డేట్ అందించింది. సాధారణ చెకప్‌లో భాగంగా.. ఆసుపత్రిలో చేర్పించారని.. భయపడాల్సి అవసరం లేదన్నారు. కొద్దిరోజుల కిందట ఆసుపత్రి వద్ద ఫొటో జర్నలిస్టులు ధర్మేంద్ర ఆరోగ్యం గురించి హేమామాలిని ప్రశ్నించిన సమయంలో.. ఆయన బాగానే ఉన్నారంటూ సైగలు చేశారుధర్మేంద్ర వయసు 89 కావడంతో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతకొద్దిరోజుల కిందట వయసు సంబంధిత సమస్యల కారణంగా చికిత్స కోసం అమెరికా వెళ్లారు. తాజాగా మళ్లీ ఆసుపత్రికి వెళ్లడంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ధర్మేంద్ర తన కెరీర్ మొత్తంలో అనేక యాక్షన్ చిత్రాల్లో నటించారు. ఆయనను హిందీ సినిమా హీ-మ్యాన్‌గా పిలుస్తుంటారు. ఆయన 'చుప్కే చుప్కే (1975), 'ప్రతిజ్ఞ (1975) నుంచి యమ్లా పగ్లా దీవానా (2011) వరకు పలు హాస్య చిత్రాల్లోనూ నటించారు. ధర్మేంద్ర 1980-90లలో క్యారెక్టర్ పాత్రల్లో కనిపించారు. దశాబ్దకాలం పాటు ఆయన వెండితెరపై అనేక చిత్రాల్లో మెరిశారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి..




హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం %=%76. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సరికొత్త టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు.భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితర జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది.

# ప్రభాస్ ఆతిథ్యంపై ఫౌజీ భామ ఇమాన్వీ

హైదరాబాద్,నవంబర్10 ,మనగలం: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.





# క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అభినందించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఇటీవల రాష్ట్ర స్థాయి కడప జిల్లా రైల్వే కోడూరు లో నిర్వహించిన బాలికల విభాగం అండర్ 19, ఏలూరు లో నిర్వహించిన అండర్ 17 విభాగంలో పతకాలు సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర స్థాయి కడప జిల్లా రైల్వే కోడూరు లో నిర్వహించిన బాలికల విభాగం అండర్ 19 లో సుగందిని, వెండి పతకం, ఇంద్రాణి కాంస్య పతకం సాధించారన్నారు.. ఏలూరు లో నిర్వహించిన అండర్ 17 విభాగం లో లేఖ్యశ్రీ చందన వెండి పతకం, నక్షత్ర కాంస్య పతకం , బాలుర విభాగంలో రేవంత్ కాంస్య పతకం సాధించారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు వచ్చేలా కృషి చేసిన కోచ్ షబ్బీర్ హుస్సేన్ ను కలెక్టర్ అభినందించారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు టైక్వాండో లాంటి క్రీడల సాధన చేయడం చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, డిఎస్ డి ఒ భూపతి రావు, అండర్ 19 సెక్రటరీ రాఘవేంద్ర, అండర్ 17 సెక్రెటరీ కృష్ణ, క్రీడాకారుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# తైక్వాండో పోటీలు విజయవంతం



మనగళం, కర్నూలు సిటీ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో 9వ తేదీన హైదరాబాదు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి టైక్వాండో పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఆళ్లగడ్డ, నంద్యాల, నందికొట్కూరు, బేతంచెర్ల, కర్నూలు మండలాల నుండి 200 మంది పోటీలలో పాల్గొని బంగారు వెండి కాంస్య పతకాలను సాధించారు. విజేతలను హైదరాబాదు స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అభినందించారు. తైక్వాండో జిల్లా ట్రెజరర్ బిలాల్ భాషా మాట్లాడుతూ బంగారు వెండి పథకాలను సాధించిన క్రీడాకారులు ఈనెల కాకినాడలో 15, 16 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక అయినట్లు తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలు విజయవంతం కావడానికి కారణమైన క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు కోచ్ లు నాగన్న, వెంకటేష్, రాంబాబు, జబీర్లను జిల్లా తైక్వాండో ఇన్చార్జి బి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# హలో ఛాంపియన్లు తస్మాత్ జాగ్రత్త..




న్యూఢిల్లీ,నవంబర్10 :మనగళం, : వరల్డ్ కప్ విజేతగా యావత్ భారతాన్ని సంబురాల్లో ముంచెత్తిన మహిళా క్రికెటర్లపై కానుకలు కురుస్తున్నాయి. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాలు భారీ నగదు ప్రోత్సాహకాలతో అభినందిస్తుంటే.. మరోవైపు ప్రచారకర్తలుగా మీరే కావాలని పలు కంపెనీలు కోరుతున్నాయి. ప్రపంచకప్ ఛాంపియన్లతో తమ బ్రాండ్ వాల్యూ పెంచుకునేందుకు పలు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత క్రికెటర్లను సునీల్ గవాస్కర్హెచ్చరించాడు. ప్రచారం కోసం పాకులాడే కొన్ని కంపెనీల పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) మాయలో పడొద్దని.. తస్మాత్ జాగ్రత్త అని సన్నీ సూచించాడు.ప్రపంచ కప్ విజయోత్సాహంలో ఉన్న భారత క్రికెటర్లతో ఒప్పందం కోసం పలు బ్రాండ్లు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు స్టార్ ప్లేయర్లను సంప్రదించాయి కూడా. పేరుకు పేరు ఆదాయానికి ఆదాయం వచ్చే అవకాశముండడంతో క్రికెటర్లు ఓకే చెప్పడం ఆలస్యం కాకపోవచ్చు. అయితే.. కొన్ని కంపెనీలు అబద్దపు వాగ్దానాలు చేస్తాయని, ఆశపడి మోసపోవద్దని హర్మన్‌ప్రీత్ కౌర్ బృందాన్ని గవాస్కర్ హెచ్చరిస్తున్నాడు. అతడు ఊరికనే భారత క్రికెటర్లకు సూచనలు చేయడం లేదు. 1983లో తొలిసారి విశ్వ విజేతగా నిలిచిన తమకు ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త సుమా అని చెబుతున్నాడు.

ఏండ్లు గడిచినా సున్నా..

'కపిల్ దేవ్ సారథ్యంలో భారత జట్టు 1983 వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. అప్పటి జట్టులోని క్రికెటర్లను మీడియా ఆకాశానికెత్తేసింది. పలు కంపెనీలు కొన్ని హామీలు ఇచ్చాయి. కానీ, చివరకు అవేమీ మా చేతికి అందలేదు. అలాఅనీ మీడియాను తప్పుపట్టను. ఎందుకంటే వాళ్లకు మా ద్వారా మరింత ప్రచారం వచ్చింది. అందుకే చెబుతున్నా మీకు ప్రామిస్ చేసిన కొన్ని అవార్డులు రాలేదని నిరాశ చెందకండి. భారత్‌లోని కంపెనీలు, ప్రకటన సంస్థలు, కొందరు వ్యక్తులు ఉచిత పబ్లిసిటీ కోసం కాచుకొని ఉంటారు. వరల్డ్ కప్ విజేతలను ప్రచారకర్తలుగా నియమించుకుంటామని చెప్పి.. తమ ఉత్పత్తులను అమ్ముకోవాలని చూస్తారు.అంతేకాదు ఛాంపియన్లను అభినందిస్తూ పలు బ్రాండ్‌లు పెద్ద పెద్ద హోర్డింగ్‌లు పెడుతుంటాయి. అలా అనీ వారికి, క్రికెటర్లతో ఏ సంబంధమూ ఉండదు. పరోక్షంగా తమ కంపెనీ ప్రచారం కోసం సదరు సంస్థలు సిగ్గు లేకుండా అలా చేస్తుంటాయి. కానీ, కొందరు మాట తప్పకుండా అంబాసిడర్‌గా నియమించుకుంటారు. అందుకే.. ప్రకటనల విషయంలో కాస్త ఆచితూచి అడుగేయండి' అని విశ్వ విజేతలకు గవాస్కర్ కీలక సూచనలు చేశాడు. వరల్డ్ కప్ విజయంతో భారత మహిళా క్రికెటర్ల బ్యాండ్ వాల్యూ రెండింతలు పెరిగింది. సెమీఫైనల్లో అజేయ సెంచరీ బాదిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ వాల్యూ రూ.60 లక్షల నుంచి రూ.1.5 కోట్లకు.. ఫైనల్ స్టార్ షఫాలీ బ్రాండ్ వాల్యూ రూ.1 కోటికి చేరిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు

# రాజస్థాన్‌కు హ్యాండివ్వనున్న వైభవ్ సూర్యవంశీ..



న్యూఢిల్లీ, నవంబర్10 :మనగళం : రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్‌తో సంజు శాంసన్ ట్రేడ్‌కు సంబంధించి వార్తల్లో నిలిచాయి. ఈ ఒప్పందంలో భాగంగా, సంజు శాంసన్, రాజస్థాన్ నుంచి చెన్నైకి మారనున్నట్లు తెలుస్తోంది. రవీంద్ర జడేజా, సామ్ కుర్రాన్ రాజస్థాన్ రాయల్స్‌లో చేరనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.అయితే, ఈ ఒప్పందం ఇంకా తుది ఆమోదం కోసం వేచి ఉంది. తుది నిర్ణయం రాజస్థాన్ ఫ్రాంచైజీదేనని చెన్నై సూపర్ కింగ్స్ అధికారులు పిటిఐకి తెలిపారు.రాజస్థాన్ రాయల్స్ తరపున సంజు శాంసన్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు, అయినప్పటికీ, అతనిని అమ్మేయాలని ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది.అయితే, రాజస్థాన్ రాయల్స్ తమ తరపున ప్రదర్శన ఇచ్చిన ఆటగాడిని వదులుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో, జోస్ బట్లర్, యుజ్వేంద్ర చాహల్ విషయంలో ఇలాంటి సంఘటనలు జరిగాయిరాజస్థాన్ రాయల్స్ తరపున బట్లర్ అత్యధిక సెంచరీలు సాధించగా, చాహల్ ఫ్రాంచైజీ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. అయితే, వారు ఇద్దరినీ నిలుపుకోలేకపోయారు. ఫలితంగా, బట్లర్ గుజరాత్ టైటాన్స్‌తో, చాహల్ పంజాబ్ కింగ్స్‌తో ఉన్నారు.14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కూడా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యుడు. కాబట్టి, రాజస్థాన్ రాయల్స్ తమ ఆటగాళ్లను ప్రదర్శనకారులుగా పరిగణించడం కొనసాగిస్తే, వైభవ్ ఒకరోజు శాంసన్, బట్లర్ లేదా చాహల్ లాగా మరొక ఫ్రాంచైజీకి మారవలసి రావొచ్చు.

# నా కలల టోర్నీ అదే..




న్యూఢిల్లీ,నవంబర్10 :మనగళం, : టీ20లు అంటేనే చిచ్చరపిడుగుల హవా. ఈ ఫార్మాట్‌లో దంచికొట్టే ఆటగాళ్లు చాలామందే ఉన్నా తానే టాప్ అని చాటుకుంటున్నాడు భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ నుంచి ఈ ఏడాది అంతర్జాతీయ మ్యాచ్లలోనూ అదరగొడుతున్న అభి పొట్టి క్రికెట్‌ను ఏలుతున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా సరే దంచుడే పరమావధిగా ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ నంబర్ 1 ర్యాంక్‌లో తిష్ట వేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన అభిషేక్ తన కలల టోర్నీ కోసం ఎదురుచూస్తున్నాని అంటున్నాడు. ఇంతకు అతడి డ్రీమ్ టోర్నీ ఏంటో తెలుసా..?పొట్టి క్రికెట్‌లో భీకర ఫామ్‌తో బౌలర్లకు దడ పుట్టిస్తున్న అభిషేక్ శర్మ ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు. మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభాలు ఇస్తూ టీమిండియాకు ప్రధాన అస్త్రంగా మారిన అతడు వరల్డ్ కప్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ కోసం తాను సిద్దమవుతున్నట్టు చెప్పాడీ సూపర్ స్ట్రయికర్.'వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ నా కెరీర్లోనే అతిపెద్ద టోర్నీ కానుంది. చెప్పాలంటే అది నా కలల టోర్నమెంట్. నేను వరల్డ్ కప్ కోసం సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నాకు ఈ మెగా ఈవెంట్‌లో ఆడే అవకాశం వస్తే రఫ్ఫాడిస్తా' అని తన మనసులోని మాట చెప్పేశాడీ డాషింగ్ ఓపెనర్. ఆసియా కప్‌లో 314 రన్స్‌తో చెలరేగిన అభిషేక్.. ఆసీస్ గడ్డపై విధ్వంసక ఆటతో రెచ్చిపోయాడు. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరాడు.టీ20ల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయికి చేరిన భారత క్రికెటర్‌గా అవతరించాడీ లెఫ్ట్ హ్యాండర్. కంగారూలతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో 163 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడీ డేరింగ్ బ్యాటర్. 200ల స్ట్రయిక్ రేటుతో ఆడుతున్న అభి.. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే వరల్డ్ కప్ ఆడడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం 925 రేటింగ్ పాయింట్స్‌తో అభిషేక్ టీ20ల్లో నంబర్ 1 ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

**భారత్‌లో 5, లంకలో 2**

వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంప కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేస్తోంది ఐసీసీ. మొదటగా వేదికల్ని ఖరారు చేయాలి కాబట్టి.. ఆతిథ్య దేశాలైన భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై.. శ్రీలంకలో కొలంబో, క్యాండీ సిటీల్లో ప్రపంచ కప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది. సెమీఫైనల్స్ కోసం ఒకటి కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాలను ఆడించాలని షార్ట్ లిస్ట్ చేశామని ఐసీసీ తెలిపింది. అయితే.. ముంబైలోని వాంఖడే స్టేడియం పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.

# ఎవరిపైనా కుట్ర చేయడం లేదు..




న్యూఢిల్లీ,నవంబర్10 :మనగళం : టీ20ల్లో భారత జట్టు బెంచ్ బలం గట్టిగానే ఉన్నా ఆస్ట్రేలియా పర్యటనలో వారిని ఉపయోగించుకోలేదనేది వాస్తవం. వరుసగా విఫలమవుతున్నా సరే వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు, పేసర్ హర్షిత్ రానాకు ఎక్కువ అవకాశాలివ్వడం తీవ్ర దుమారం రేపింది. కోచ్ గౌతం గంభీర్ ఉద్దేశపూర్వకంగానే కొందరికి వంత పాడుతున్నారని, మ్యాచ్ విన్నర్లపై కుట్ర పన్నుతున్నారనే వార్తలు వైరలయ్యాయి. తనను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఈ విమర్శలపై కోచ్ గౌతీ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగియడంతో నోరు విప్పిన అతడు.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని పేర్కొన్నాడు.రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత కోచ్ పదవికి ఎంపికైన గౌతం గంభీర్ మొదటి నుంచి తన నిర్ణయాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటలో తుది జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపాడని పలువురు అతడిని దుయ్యబట్టారు. అయితే.. తానేమీ ఉద్దేశపూర్వకంగా కొందరు ఆటగాళ్లను బెంచ్ మీద కూర్చోబెట్టడం లేదని చెబుతున్నాడు గంభీర్. 'స్క్వాడ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడం శుభపరిణామం. వాళ్లలో 11 మందినే ఎంపిక చేయడం చాలా కష్టమైన పని.టీమిండియా కోచ్‌గా నేను ఇప్పుడు ఇదే సంకట పరిస్థితి ఎదుర్కొంటున్నా. నాణ్యమైన ఆటగాళ్లతో మా బెంచ్ బలం కూడా ద్రుఢంగానే ఉంది. ప్రతిఒక్కరు తుది జట్టులో ఆడేందుకు అర్హులే. అయితే.. మ్యాచ్ కోసం పదకొండు మందినే తీసుకోవాల్సి ఉంటుంది. బెస్ట్ కాంబినేషన్ ఆటగాళ్లను ఎంచకోవడం, ఆరోజుకు మ్యాచ్‌ను విజయంతో ముగించడం ఇదే మాకు ముఖ్యం. కానీ.. ఇదే విషయాన్ని ఎంపికవ్వని క్రికెటర్లకు తెలియజేయడం నాకు పెద్ద సవాల్. ఎందుకు తీసుకోలేదు? అనే విషయాన్ని వారికి స్పష్టంగా, అర్ధమయ్యేలా చెప్పాల్సి వస్తుంది.కొన్నిసార్లు సుదీర్ఘ సమయం మాట్లాడాల్సి ఉంటుంది. ముక్కుసూటిగా చెప్పడం కోచ్‌గా నాకే కాదు.. ఆటగాళ్లకు కూడా కష్టంగానే అనిపిస్తుంది. నిజాయతీగా ఉంటూ.. మనసులో ఉన్నది మాత్రమే చెబితే ఏ సమస్యా ఉండదు. ఇదే విధానాన్ని నేను అనుసరిస్తున్నా. కానీ, కొందరు లేనిపోనివి అంటగడుతుంటారు. అవేమీ నేను పట్టించుకోను. సహాయక సిబ్బంది గొప్పగా పని చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం స్నేహపూర్వకంగా, పారదర్శకంగా ఉంది. నేను ఎప్పుడూ ఇలాంటి డ్రెస్సింగ్ రూమ్‌నే కోరుకుంటా' అని గంభీర్ వెల్లడించాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310